# ప్రీమెచ్యూర్ బేబీస్‌లో వచ్చే ఆరోగ్య సమస్యలు.. ఇవి తెలుసుకోకుంటే ఇబ్బందులే!



అంటే గర్భధారణ కాలం 37 వారాల కంటే ముందుగానే సిజేరియన్ ద్వారా శిశువును జన్మనివ్వడం. సాధారణ గర్భధారణ 40 వారాలు ఉంటుంది. ప్రీ సి-సెక్షన్ కొన్నిసార్లు తల్లి లేదా బిడ్డ ఆరోగ్య సమస్యల కారణంగా అనివార్యమవుతుంది. అయితే, ప్రీమెచ్యూర్ బేబీసగా పుట్టిన పిల్లలు కొన్ని ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉంది. ప్రీమెచ్యూరిటీ అంటే ఏమిటి? గర్భధారణ 37 వారాల కంటే ముందు పుట్టిన శిశువులను ప్రీమెచ్యూర్ బేబీస్ అంటారు. వారు పూర్తిగా అభివృద్ధి చెందని అవయవాలు , వ్యవస్థలతో జన్మిస్తారు, దీని వలన అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. "పక్షవాతం వచ్చే ముందు కనిపించే లక్షణాలు ఇవే.. జాగ్రత్త!" ప్రీ సి-సెక్షన్ వల్ల పిల్లలకు కలిగే ఆరోగ్య సమస్యలు: ప్రీ సి-సెక్షన్ వల్ల పిల్లలకు కలిగే ఆరోగ్య సమస్యలను రెండు రకాలుగా విభజించవచ్చు. స్వల్పకాలిక సమస్యలు , దీర్ఘకాలిక సమస్యలు. వాటిల్లో ప్రధానంగా శ్వాసకోశ సమస్యలు ఒకటి. ఇన్ఫాంట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్ ఇది ప్రీమెచ్యూర్ బేబీస్‌లో సర్వసాధారణంగా కనిపిస్తుంది. ఊపిరితిత్తులు పూర్తిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుంది. బ్రోంకోపుల్మోనరీ డిస్ప్లాసియా (ఃఖఆ) అనేది దీర్ఘకాలిక ఊపిరితిత్తుల సమస్యలకు దారితీస్తుంది. కొన్నిసార్లు ఆక్సిజన్ సపోర్ట్ చాలా కాలం అవసరం అవుతుంది. గుండెలోని రెండు ప్రధాన రక్తనాళాల మధ్య ఒక ఓపెనింగ్ సాధారణంగా పుట్టిన తరువాత మూసుకుపోతుంది, కానీ ప్రీమెచ్యూర్ బేబీస్‌లో ఇది తెరిచే ఉంటుంది. మెదడులో రక్తస్రావం. ఇది తేలికపాటి నుండి తీవ్రమైన వరకు ఉంటుంది. ప్రేగు యొక్క తీవ్రమైన వ్యాధి. ప్రీమెచ్యూర్ బేబీస్‌లో శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే సామర్థ్యం తక్కువగా ఉంటుంది. రోగనిరోధక శక్తి బలహీనంగా ఉంటుంది, దీని వలన ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. ఎర్ర రక్త కణాల సంఖ్య తక్కువగా ఉండవచ్చు. అంతే కాకుండా ప్రీమెచ్యూర్ బేబీస్‌లో కామెర్లు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.."ప్రభాత సూర్య కిరణాలతో సన్ బాత్... మలైకా ఆరోరాలా మెరిసిపొండి! " దీర్ఘకాలిక సమస్యలు : దీర్ఘకాలిక సమస్యలలో సెరెబ్రల్ పాల్సీ ఒకటి. ఇది కండరాల కదలిక, సమన్వయాన్ని ప్రభావితం చేసే ఒక న్యూరోలాజికల్ డిజార్డర్. ప్రీమెచ్యూర్ బేబీస్ నడవడం, మాట్లాడటం , ఇతర నైపుణ్యాలను నేర్చుకోవడంలో ఆలస్యం కావచ్చు. వినికిడి లోపం వచ్చే అవకాశం ఉంది.కంటి చూపు మందగించడం లేదా ఇతర కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ప్రీ సి-సెక్షన్ ఎందుకు చేస్తారు? ఒతినెవ

"మజ్జిగన్నంలో పచ్చి ఉల్లిపాయను కలిపి తింటున్నారా?'' కొన్ని సందర్భాలలో, తల్లి , బిడ్డ ఆరోగ్యానికి ప్రీ సి-సెక్షన్ అవసరం అవుతుంది. తల్లికి ఆరోగ్య సమస్యలు, బొడ్డు తాడు సమస్యలు, శిశువు అసాధారణ స్థితిలో ఉన్నా, మునుపటి సి-సెక్షన్ వల్ల, లేదా కవలలు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు..ఉంటే ప్రీ సి-సెక్షన్ చేసే అవకాశం ఉంది. ప్రీమెచ్యూర్ బేబీస్‌ను ఎలా చూసుకోవాలి? ప్రీమెచ్యూర్ బేబీస్‌కు ప్రత్యేక సంరక్షణ అవసరం. వారు సాధారణంగా నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో ఉంచబడతారు. ఔఎఅజలో వారికి ప్రత్యేకమైన వైద్య సంరక్షణ, పోషణ , పర్యవేక్షణ అందిస్తారు. శ్వాసకోశ సమస్యలు, గుండె సమస్యలు, ఇతర సమస్యలకు చికిత్స అందిస్తారు. ప్రత్యేక ఫార్ములా లేదా తల్లి పాలు ద్వారా పోషణ అందిస్తారు. బేబీస్ యొక్క గుండె స్పందన, శ్వాస మరియు ఇతర ముఖ్యమైన గుర్తులను నిరంతరం పర్యవేక్షిస్తారు ంటలవ తీబితిబ వఎవనిబి ప్రీ సి-సెక్షన్ కొన్నిసార్లు తల్లి . బిడ్డ ఆరోగ్యానికి అవసరం కావచ్చు. అయితే, ప్రీమెచ్యూర్ బేబీస్ కొన్ని ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉంది. సరైన వైద్య సంరక్షణ , జాగ్రత్తలతో, చాలా మంది ప్రీమెచ్యూర్ బేబీస్ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపగలరు. మీకు ఇంకా ఏమైనా సందేహాలుంటే వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

# విటమిన్ బి6 లోపిస్తే నాడీ వ్యవస్థకే ప్రమాదం.. ఇంకా ఎన్ని సమస్యలు వస్తాయంటే ?

విటమిన్ ః6, దీనిని పైరిడాక్సిన్ అని కూడా అంటారు, ఇది మన శరీరానికి అత్యంత అవసరమైన పోషకాల్లో ఒకటి. ఇది నీటిలో కరిగే విటమిన్ ః సముదాయానికి చెందినది. శరీరంలోని అనేక ముఖ్యమైన విధులకు విటమిన్ ః6 అవసరం. ముఖ్యంగా మెదడు అభివృద్ధి, నాడీ వ్యవస్థ పనితీరు, రోగనిరోధక వ్యవస్థ మరియు ఎర్ర రక్త కణాల ఉత్పత్తిలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. విటమిన్ ః6 లోపిస్తే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. విటమిన్ ః6 యొక్క ప్రాముఖ్యత:విటమిన్ ః6 శరీరంలో అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. ఆహారం ద్వారా తీసుకున్న ప్రోటీన్‌ను శరీరం ఉపయోగించుకోవడానికి విటమిన్ ః6 అవసరం. ఇది అమైనో ఆమ్లాలను విచ్ఛిన్నం చేసి శరీరానికి ఉపయోగపడే రూపంలోకి మారుస్తుంది. మెదడు , నరాల మధ్య సంకేతాలను పంపే న్యూరోట్రాన్స్‌మిటర్ల ఉత్పత్తికి విటమిన్ ః6 అవసరం. హిమోగ్లోబిన్ ఉత్పత్తికి విటమిన్ ః6 అవసరం, ఇది ఊపిరితిత్తుల నుండి శరీరంలోని వివిధ భాగాలకు ఆక్సిజన్‌ను తీసుకువెళుతుంది. రోగనిరోధక కణాల ఉత్పత్తి , పనితీరుకు విటమిన్ ః6 సహాయపడుతుంది. గర్భధారణ సమయంలో , బాల్యంలో మెదడు అభివృద్ధికి విటమిన్ ః6 చాలా ముఖ్యం. ' బరువు తగ్గాలంటే ఆకలిని తగ్గించే ఈ సూపర్ ఫుడ్స్ తినండి!" విటమిన్ ః6 లోపం యొక్క కారణాలు: తగినంత విటమిన్ ః6 లేని ఆహారం తీసుకోవడం. అధికంగా మద్యం సేవించడం వల్ల విటమిన్ ః6 శరీరంలో సరిగా గ్రహించబడదు. కొన్ని రకాల మందులు, ఉదాహరణకు కొన్ని రకాల మూర్ఛ నివారణ మందులు, విటమిన్ ః6 స్థాయిలను తగ్గిస్తాయి. కొన్ని జీర్ణకోశ సమస్యలు విటమిన్ ః6 శోషణను ప్రభావితం చేస్తాయి. మూత్రపిండాల వ్యాధి ఉన్నవారిలో విటమిన్ ః6 లోపం వచ్చే అవకాశం ఉంది. విటమిన్ ః6 లోపిస్తే వచ్చే సమస్యలు:'విటమిన్ సి లోపిస్తే త్వరగా వృద్ధాప్యం.. ఈ సమస్యలు తప్పవు; జాగ్రత్త!" విటమిన్ ః6 లోపం అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. నాడీ సంబంధిత సమస్యలు ఒకటి. విటమిన్ ః6 లోపం నరాల దెబ్బతినడానికి దారితీస్తుంది, దీనివల్ల చేతులు , కాళ్ళలో తిమ్మిరి, జలదరింపు , నొప్పి కలుగుతాయి. ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని తగ్గిస్తుంది, దీనివల్ల రక్తహీనత వస్తుంది. దీని లక్షణాలు అలసట, బలహీనత , శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. చర్మంపై దద్దుర్లు, పొడి చర్మం, పెదవులు పగలడం , నోటి మూలలు పగలడం వంటి చర్మ సమస్యలు కలుగుతాయి. డిప్రెషన్, చిరాకు, గందరగోళం మరియు జ్ఞాపకశక్తి సమస్యలు విటమిన్ ః6 లోపం యొక్క లక్షణాలు. రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తుంది, దీనివల్ల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం పెరుగుతుంది. తీవ్రమైన విటమిన్ ః6 లోపం మూర్ఛలకు దారితీస్తుంది, ముఖ్యంగా పిల్లలలో ఈ సమస్యలు తలెత్తె అవకాశం ఉంది. వికారం, వాంతులు వంటి సమస్యలు రావచ్చు. విటమిన్ ః6 ను ఎలా పొందాలి: విటమిన్ ః6 అనేక ఆహార పదార్థాలలో లభిస్తుంది. చికెన్, చేపలు , లివర్. తృణధాన్యాలు, బ్రౌన్ రైస్. బంగాళాదుంపలు, పాలకూర, క్యారెట్. అరటిపండ్లు, అవకాడో. పొద్దుతిరుగుడు విత్తనాలు, పిస్తా పప్పులు. ఆహారం ద్వారా తగినంత విటమిన్ ః6 పొందలేని వారికి వైద్యులు సప్లిమెంట్లను సిఫార్సు చేయవచ్చు. జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినెవ "ఈ సూపర్ డ్రింక్ రోజూ తాగితే దీర్ఘాయుష్మాన్ భవ!" విటమిన్ ః6 మన ఆరోగ్యానికి చాలా అవసరం. దీని లోపం అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా , అవసరమైతే సప్లిమెంట్ల ద్వారా విటమిన్ ః6 లోపాన్ని నివారించవచ్చు. మీకు విటమిన్ ః6 లోపం యొక్క లక్షణాలు కనిపిస్తే, వైద్యుడిని సంప్రదించడం మంచిది




# ప్రభాత సూర్య కిరణాలతో సన్ బాత్... మలైకా ఆరోరాలా మెరిసిపొండి!

మన ఆరోగ్యాన్ని కాపాడే శక్తి, మనల్ని అందంగా ఉంచే శక్తి సూర్య భగవానుడికి ఉంది అంటే నమ్మి తీరాల్సిందే. చాలామంది బాలీవుడ్ హీరోయిన్లు ఎంత వయసు వచ్చినా ఇంకా అందంగా కనిపిస్తున్నారంటే వారు ప్రతిరోజూ చేసే కొన్ని చర్యలే కారణం. ప్రభాత సూర్యునికి సూర్య నమస్కారాలు చేయడమే కాదు ఇంకా ఎన్నో విధాలుగా సూర్యుని ద్వారా లబ్ధి పొందుతున్నారు. సూర్యకాంతి తమ శరీరం పై పడేలాగా సన్ బాత్ అందుకే మలైకా అరోరా లాంటి చాలామంది 50 ఏళ్ల వయసు దాటినా సరే తమ అందంతోను, ఫిట్నెస్ తోను ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటున్నారు. ప్రభాత సూర్యుని ఎదుట నేలపై పడుకొని ఆ సూర్యకిరణాల కాంతిని శరీరమంతా ఆవాహనం చేసుకొని చేసే సన్ బాత్ బాలీవుడ్ లో చాలామంది హీరోయిన్లు చేస్తూ ఉంటారు. సన్ బాత్ అంటే సూర్యకాంతితో స్నానం చేయడం అంటే సూర్యకాంతి తమ శరీరం పై పడేలాగా ఉండడం." పక్షవాతం వచ్చే ముందు కనిపించే లక్షణాలు ఇవే.. జాగ్రత్త!" సన్ బాత్ తో బోలెడు లాభాలు ఎవరైతే ప్రతిరోజూ తెల్లవారుజామున వచ్చే సూర్యకిరణాలకు తమ శరీరాన్ని ప్రదర్శిస్తారో వారికి విటమిన్ డి డెఫిషియన్సీ అసలే ఉండదు. ఫలితంగా విటమిన్ డీ లోపం లేకుండా ఆరోగ్యంగా ఉంటారు. శరీరానికి అవసరమైన సూర్యకాంతి మన శరీరంలో రక్త ప్రవాహాన్ని పెంచడం మాత్రమే కాకుండా , సౌందర్యాన్ని సంతరింప చేసుకునేలాగా కొల్లాజన్ ఉత్పత్తిని పెంచుతుంది. చర్మం నిగారింపును పెంచే సన్ బాత్ ఇంకా ముఖ్యంగా చలికాలంలో సూర్యకాంతిలో శరీరాన్ని ఉంచి సన్ బాత్ చేయడం ద్వారా మన చర్మం పై ఏర్పడిన ముడతలు మచ్చలు తగ్గిపోతాయి. మితంగా సూర్యరశ్మి మన శరీరానికి తాకేలాగా సూర్యరశ్మి కాంతికి పడుకొని దానిని ఆస్వాదించడాన్ని సన్ బాత్ అంటారు . దీనివల్ల మన శరీరంలో రోగనిరోధక శక్తి కూడా బాగా పెరుగుతుంది. మన నిద్ర నాణ్యత, ఆకలి, ఎనర్జీ లెవెల్స్ ను మెరుగుపరుస్తుంది. రూపాయి కూడా ఖర్చు కాకుండా ఆరోగ్యం మన శరీరం చురుగ్గా ఉండేలా చేస్తుంది. ఇక ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న సన్ బాత్ ను రెగ్యులర్ గా చేయడం మీ జీవితంలో మిరాకిల్స్ చేస్తుంది అనే విషయాన్ని గుర్తుంచుకొని పైసా ఖర్చు కూడా కానీ ఈ టెక్నిక్ ను అసలు మర్చిపోకండి.



# జెర్రి కుడితే ఏం చేయాలి?



జెర్రీ కాటు వల్ల ప్రాణాపాయం ఏమీ లేకపోయినప్పటికీ.. తీవ్రమైన నొప్పి మాత్రం ఉంటుంది. ఒక వేళ జెర్రీ కుడితే ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఇప్పుడు చూద్దాం. జెర్రీ కుడితే కొంత నొప్పి, వాపు, ఇతర చిన్న లక్షణాలు కనిపించవచ్చు. జెర్రి కాటుకు గురైన ప్రాంతాన్ని సబ్బు నీటితో కాటుకు గురైన ప్రాంతాన్ని బాగా శుభ్రం చేయండి. ఒక కోల్డ్ కంప్రెస్ లేదా మంచు ముక్కలతో చుట్టిన గుడ్డను కాటుకు గురైన ప్రాంతానికి అప్లై చేయండి. ఇది వాపు, నొప్పిని తగ్గించడానికి సహాయపడుతుంది. కాటుకు గురైన భాగాన్ని శరీరం కంటే ఎత్తుగా ఉంచండి. ఇది వాపు తగ్గించడానికి సహాయపడుతుంది. పారాసెటమాల్ వంటి నొప్పి నివారిణి మందులు తీసుకోవచ్చు. "గుడ్‌న్యూస్ చెప్పిన ఉపాసన... ఆనందంలో మెగా ఫ్యామిలీ" పిండి చేసిన వెల్లుల్లిని కొద్ది మొత్తంలో నీరు లేదా క్యారియర్ ఆయిల్ (కొబ్బరి నూనె లేదా ఆలివ్ నూనె వంటివి) కలిపి పేస్ట్‌గా తయారు చేయండి. పేస్ట్‌ను నేరుగా కాటుకు అప్లై చేయండి. మొత్తం ప్రభావిత ప్రాంతాన్ని కవర్ చేయండి. 10 నుంచి 15 నిమిషాలు కాటు మీద పేస్ట్ వదిలివేయండి. దీంతో ఫలితం ఉండవచ్చు. వెల్లుల్లి ఎలర్జీ ఉన్నవారు ఈ పద్ధతి ఉపయోగించకుంటే మేలు. జెర్రి కాటు చాలా పెద్దగా ఉంటే.. కాటుకు గురైన ప్రాంతం ఎర్రబడి, వాపు పెరిగితే, జ్వరం, వికారం, అలర్జీ లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపిస్తే.. వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.'ఈ రాశుల దశ, దిశ ఈనెల 19 నుంచే మారింది... అష్టైశ్వర్యాలన్నీ వీరికే" కాగా, జెర్రీల కాటు వల్ల సాధారణంగా తీవ్రమైన సమస్యలు ఉండవు. కొంతమందికి అలర్జీ ఉండే అవకాశం ఉంది. అలాంటి వారికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చర్మంపై దురద, ముఖం వాపు వంటి లక్షణాలు కనిపించవచ్చు. గమనిక: ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం మాత్రమే. ఏదైనా తీవ్ర ఆరోగ్య సమస్య ఉన్నప్పుడు వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# బ్యాడ్ కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలంటే వీటి జోలికి వెళ్లొద్దు!

ప్రస్తుతం మనం తీసుకుంటున్న ఆహారం ముఖ్యంగా మనం ఉపయోగిస్తున్న నూనెలు మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను పెంచుతున్నాయి. ఇక చాలామంది కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలని అనుకుంటారు కానీ దాని కోసం ఏం తినాలి? ఏం తినకూడదు అనే విషయాలపైన శ్రద్ధ పెట్టరు. చెడు కొలెస్ట్రాల్ మన శరీర ఆరోగ్యంపైన తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. చెడు కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండటం వల్ల డయాబెటిస్, బిపి వంటి ఇతర అనారోగ్య సమస్యలు వస్తాయి. చెడు కొలెస్ట్రాల్ తగ్గాలంటే ఈ ఆహారాలు తినొద్దు ఇక చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించుకోవాలి అనుకునేవారు ఆహారం విషయంలో జాగ్రత్త వహించాలి. కొన్ని ఆహార పదార్థాల జోలికి అస్సలు వెళ్ళకూడదు. ఇక ఆ ఆహార పదార్థాలు ఏమిటి అంటే.. చెడు కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్న వారు ప్రాసెస్ చేసిన ఆహారాలను తినకూడదు. ప్రాసెస్ చేసిన ఆహారాలలో ఉండే సోడియం, సంతృప్త కొవ్వులు, కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. పక్షవాతం వచ్చే ముందు కనిపించే లక్షణాలు ఇవే.. జాగ్రత్త!" రెడ్ మీట్, డీప్ ఫ్రై ఆహారాలు మంచిది కాదు నూనెలో వేయించినటువంటి ఆహారపదార్థాలను తినకూడదు. నూనెలో డీప్ ఫ్రై చేసిన ఆహార పదార్థాలలో సంతృప్త కొవ్వులు ఎక్కువగా ఉండటం వల్ల ఇవి కూడా మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను పెంచుతుంది . ఇక రెడ్ మీట్ ను కూడా తినడం మంచిది కాదు. బీఫ్, పోర్క్, మటన్ లాంటి రెడ్ మీట్లో సంతృప్తకొవ్వు ఎక్కువగా ఉంటుంది. ఇవి కొలెస్ట్రాల్ ను బాగా పెంచుతాయి. ఇవి తినకుండా ఉంటేనే మంచిది. ఇవి తింటే చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది వెన్న, చీజ్, క్రీమ్ వీటిలో కొవ్వు, సోడియం ఎక్కువగా ఉంటాయి. వీటిని కూడా తినకుండా ఉంటేనే మంచిది . ఇక చక్కెర ఎక్కువగా ఉండే పదార్థాలు కూడా మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. కేక్, కుకీస్ వంటి బేక్ చేసిన ఆహారాలలో ఉప్పు, క్యాలరీలు, కొవ్వు ఎక్కువగా ఉంటాయి.

